సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in ఫ్యాక్స్: 91 22 2266 0358

అక్టోబర్ 9, 2018

## సర్ యం విశ్వేశ్వరయ్య కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బెంగళూరు, కర్నాటక పై జరిమానా విధింపు.

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం , 1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన అధికారములతో సర్ యం విశ్వేశ్వరయ్య కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బెంగళూరు, పై అక్టోబర్ 31, 2011 తేదీనాటి ఆర్బీఐ సర్క్యులర్ నం. యుబిడి. బిపిడి. (పిసిబి). Cir.నం.7/09.22.010/2011-12, పేరా 2 నందుగల ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఇళ్ళ ఋణాలను లబ్దిదారు ఒక్కొంటికి ₹ 70.00 లక్షలకు పైబడి మంజూరు చేసినందుకు మరియు ఆగస్ట్ 30, 2013 తేదీనాటి ఆర్బీఐ సర్క్యులర్ యుబిడి. బిపిడి. (పిసిబి). Cir.నం.7/09.72.000/2013-14 ని ఉల్లంఘిస్తూ ఆ బ్యాంక్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేటర్ గా ఉన్న ఒక ట్రస్ట్ కు విరాళం అందించినందులకు ₹ 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) నగదు జరిమానా విధించింది.

2. భారతీయ రిజర్వు బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. ఈ సందర్భంగా కేసు సంబంధిత నిజానిజాలను పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై అవి నగదు జరిమానా విధించదగినవేనని, భారతీయ రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/824**